RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి189 పేజీలు 04 గురువారం25డిసెంబర్2025




# సీఎం రేవంత్ భారీ గుడ్ న్యూస్..

## చిన్న గ్రామాలకు రూ.5లక్షలు
## పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు



మన సాక్షి గొంతుక డెస్క్ రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని సీఎం పిలుపునిచ్చారు. 'వేరే పార్టీ నుంచి గెలిచారనే వివక్ష ఎక్కడా చూపించకూడదు. చిన్న చిన్న విభేదాలు ఉంటే పక్కన పెట్టి గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్‌లు పని చేయాలి' అని హితవు పలికారు. ఇదే క్రమంలో పంచాయతీలకు నిధుల విడుదలపై కీలక ప్రకటన చేశారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు, పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షల చొప్పున త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులతో సంబంధం లేకుండా నేరుగా ప్రతి పంచాయతీకి నిధులు అందేలా చూస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని, ప్రజా సేవలో నిమగ్నం కావాలని నూతన సర్పంచ్‌లకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

## కేసీఆర్ కుటుంబాన్ని
# మళ్లీ రానివ్వం

మన సాక్షి గొంతుక డెస్క్ కేసీఆర్ కుటుంబాన్ని మళ్లీ అధికారంలోకి రానివ్వమని. ఇదే నా శపథమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.డీలిమిటేషన్ లో సీట్లు పెరిగితే 100కు పైగా గెలుస్తామన్నారు. జూబ్లీహిల్స్ లో ఓడించాం.. పంచాయతీ ఎన్నికల్లో పాతరేశామన్నారు. కేటీఆర్ నువ్వెంతనీ స్థాయి ఎంత అని సీఎం రేవంత్ అన్నారు. నేను నీకు భయపడతానా..? అన్నారు. కేసీఆర్ గాండ్రింపులకు, ఉడుత ఊపులకు భయపడబోమన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమా కేసీఆర్ అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.





## తెలంగాణలో చలి
# పులి పంజా

మన సాక్షి గొంతుక డెస్క్ తీవ్రమైన చలిగాలులు వణికిస్తున్నాయి. పగటిపూట ఎండ తక్కువగా ఉండటం, రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదు కావడంతో తెలంగాణ ప్రజలుగజగజలాడుతున్నాయి.రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోగా.. సుమారు 25 జిల్లాల్లో 14 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. మంగళవారం సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవ్వడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. రంగారెడ్డి జిల్లా రెడ్డిపల్లెలో 6.9 డిగ్రీలు నమోదు కాగా.. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో కూడా చలి తీవ్రత విపరీతంగా పెరిగింది.

# నేను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేనే...

### దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు


మన సాక్షి గొంతుక డెస్క్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించబోతుందన్నారు. మూడు వందల డివిజన్లలో ఎంఐఎం, కాంగ్రెస్ కలిపి అత్యధిక స్థానాలను చేజిక్కించుకుంటామని తెలిపారు.ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. తాను మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని అన్నారు.





## నెల రోజుల్లో పంచాయతీలకు
# నిధులివ్వాల్సిందే

మన సాక్షి గొంతుక డెస్క్ నెల రోజుల్లోగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని, లేని పక్షంలో హైదరాబాద్ నడిబొడ్డున రాష్ట్రవ్యాప్త సర్పంచులు, ఉప సర్పంచులతో భారీ 'పరేడ్' నిర్వహిస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ డెడ్ లైన్ విధించారు. గ్రామాలకు నిధులు వచ్చే వరకు పోరాటం ఆపేది లేదని, రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైనా నిధులు సాధిస్తామని ఆయన హెచ్చరించారు. పార్టీ గుర్తుతో పంచాయతీ ఎన్నికలు నిర్వహించి ఉంటే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా వచ్చేది కాదని ఆయన ఎద్దేవా చేశారుదీనికి రాష్ట్రంలోని సర్పంచులు, ఉప సర్పంచులంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. నిధుల విడుదలకు కాంగ్రెస్ సర్కార్ కు కేంద్ర మంత్రి బండి సంజయ్ నెలరోజుల డెడ్ లైన్ విధించారు. .వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుందని మంత్రి అన్నారు.



### నగర వ్యాప్తంగా 8 రోజులు ట్రాపిక్ పోలీసుల

# ముమ్మర తనిఖీలు....

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 24** హైదరాబాద్ నగరవ్యాప్తంగా మందు బాబులకు 8 రోజులపాటు పోలీసులు చుక్కలు చూపించనున్నారు. కొత్త సంవత్సరం వేడుకలు సమీపిస్తున్న తరుణంలో ట్రాఫిక్ పోలీసులు కీలక నిర?యం తీసుకున్నారు. బుధవారం నుండి ఈ నెల 31 వరకు హైదరాబాద్ నగరవ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఉదయం నుండి అర్ధరాత్రి వరకు కొనసాగుతాయని ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. మద్యం తాగి బండి ఎక్కితే వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఆయన తెలిపారు. కొత్త సంవత్సరం వేడుకలకు వాహన ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉన్నందున ఈ నిర?యం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎనిమిది రోజులు విస్తృత తనిఖీలు చేయనున్నట్లు డిసిపి వెంకటేశ్వర్లు తెలిపారు.

## రాజీనామా చేసే యోచనలో ఎమ్మెల్యే దానం నాగేందర్...?




**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** డిసెంబర్ 24 హైదరాబాద్ భారతీయ రాష్ట్ర సమితి పార్టీ టికెట్ పై గెలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని తాను ఆ పార్టీ ఎమ్మెల్యే అని స్పష్టం చేశారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎంఐ ఎంతో కలిసి పనిచేసి మెజార్టీ సీట్లు గెలిపించబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. అనర్హత పిటిషన్ల నేపథ్యంలో మిగతా ఎమ్మెల్యేలు అందరూ తాము బిఆర్ఎస్ లో ఉన్నట్లు చెబుతుండగా దానం నాగేందర్ అందుకు వ్యతిరేకంగా వ్యాఖ్యానించడం పట్ల తాను రాజీనామాకు సిద్ధమని సాంకేతికాలు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేస్తారని ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు సభాపతికి వివరణ ఇవ్వని ఆయన తాను కాంగ్రెస్ ఎమ్మెల్యేనని చెప్పడం సంచలనం సృష్టిస్తుంది. 2023 ఖైరతాబాద్ నుంచి బిఆర్ఎస్ తరఫున గెలిచిన దానం నాగేందర్ 2024లో సికింద్రాబాద్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ నుండి పోటీ చేశారు. ఆయన విషయంలో ఆధారాలు అధికారికంగా ఉండడంతో వేటు తప్పదని తెలిసే నాగేందర్ ఈ వ్యాఖ్యలు చేశారని తెలుస్తుంది



## రసులాబాద్ గ్రామంలో శ్రమదానం
## గ్రామ సర్పంచ్ పచ్చిమట్ల అనూష

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో బుధవారం రోజు నూతనంగా ఎన్నికైన పాలకవర్గం గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష  స్వామి గౌడ్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం చేయడం జరిగింది. గ్రామంలోని గ్రామపంచాయతీ భవనం భవనం పైన చెత్తను మొత్తం శుభ్రం చేయడం జరిగింది. గ్రామ దేవత అయిన దుర్గమ్మ గుడి దగ్గర శ్రమదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలు, ఉపసర్పంచ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు మల్లేశం, బౌధూర్, మంజుల, లక్ష్మి, శ్రీకాంత్, పరశు రాములు, శ్రీనివాస్, ఐలేని, భాను, స్వామి, మహిపాల్, నాగరాజ్, సంతోష్, అనిల్, నరేష్, కనకయ్య, అజయ్, గ్రామ సిబ్బంది రాజు, యాదయ్య, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# సామాజిక మలుపుకు ప్రతీకగా పంచాయతీ ఎన్నికల ఫలితాలు




**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 24** హైదరాబాద్ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఒక సాధారణ ఎన్నికల ప్రక్రియగా కాకుండా, ఒక సామాజిక మలుపుకు ప్రతీకగా నిలిచాయని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారుబుధవారం హైదరాబాదులోని హిమాయత్ నగర్  లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి బీసీ ముఖ్య నేతలతో కలిసి  ఆయన మాట్లాడుతూ.ఈ ఎన్నికలు బీసీల రాజకీయ చైతన్యాన్ని, వారి సంఘటిత శక్తిని, , బీసి ల స్వాభిమానాన్ని చాటాయని . ముఖ్యంగా గ్రామ స్థాయిలో బీసీ వాదం ఎంత లోతుగా ప్రజల్లోకి వెళ్లిందో ఈ ఫలితాలు నిరూపించాయని. తెలంగాణలో మొత్తం 12,760 గ్రామపంచాయతీలు ఉండగా. వీటిలో 2,537 గ్రామపంచాయతీలు ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు రిజర్వ్ చేయబడగా, ఈ ఏజెన్సీ ప్రాంతాలను మినహాయిస్తే, మిగిలిన 10,023 గ్రామపంచాయతీల్లో రిజర్వేషన్ కేటాయింపులు ఎస్సీలకు 2,090, ఎస్టీలకు 714, బీసీలకు 2,186, జనరల్ కేటగిరీకి 5,233 గ్రామపంచాయతీలు కేటాయించబడ్డాయని. శాతం వారిగా పరిశీలిస్తే, ఎస్సీలకు 20.45 శాతం, ఎస్టీలకు 6.98 శాతం, బీసీలకు 21.38 శాతం, గ్రామాజనరల్ కేటగిరీకి 51.18 శాతం గ్రామపంచాయతీలు రిజర్వ్ అయ్యాయని ఈ గణాంకాలే, జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 21.38 శాతం మాత్రమే రిజర్వేషన్ దక్కడం, వ్యవస్థాగత అన్యాయానికి నిలువెత్తు నిదర్శనమని. అయితే, ఎన్నికల ఫలితాలు మాత్రం ఈ రిజర్వేషన్ పరిమితులను బద్దలు కొట్టి బీసీలు రిజర్వ్ అయిన 2,186 సర్పంచ్ స్థానాలతో పాటు, జనరల్ కేటగిరీల్లో మరో 2,937 స్థానాల్లో విజయం సాధించి  బీసీలు 5123 (50.11 శాతం). సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నారని  నేడు ఈ శాతం 50% అంటే   బీసీ వాదం పెద్ద ఎత్తున పని చేసి నట్లే అని చెప్పక తప్పదని ఆయన అన్నారుబీసీ రిజర్వేషన్ బిల్లుకు మోకాలడ్డినబిజెపి పరిస్థితి మరింత దయనీయంగా మారిందని పార్లమెంట్లో బీసీ బిల్లులను అడ్డుకోవడం ద్వారా బీసీల నోటి దగ్గరికి వచ్చిన కూడును దూరం చేసిన పార్టీగా బిజెపి పై ప్రజలలో అభిప్రాయ ము ఏర్పడింది. లోకసభ ఎన్నికలలో 8 స్థానాలు గెలుచుకున్న పార్టీ నేడు పంచాయత్ ఎన్నికలలో కేవలం 688స్థానాలు అంటే 5.40 శాతం గెలిచి ప్రజా ఆగ్రహానికి గురైనదని, భవిష్యత్తులో బీసీ వాదాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లి ఉద్యమాన్ని బలంగా నిర్మిస్తే భవిష్యత్తు బేసిలదేనని ఆయన అన్నారుఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాపు రాజు ప్రధాన కార్యదర్శి కృష? గీత పనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలు గౌడ్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆలయాన్ని సందర్శించి హద్దులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**మన సాక్షి గొంతుక  / మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్**జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు గుట్ట పైన అటవీ శాఖ అధికారులు అంజన్న ఆలయం ఉపాలయాలు సీతారామచంద్రస్వామి ఆలయం బేతాళ స్వామి ఆలయం ఫారెస్ట్ పరిధిలోనే ఉన్నాయని హద్దులు నిర?యించి వెళ్లారు బీఆర్ఎస్ నేత, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆలయాన్ని సందర్శించి అద్దులను పరిశీలించి ఆంజనేయస్వామి ని దర్శించుకుని గుట్ట కింద ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు రవి శంకర్ మాట్లాడుతూ కొండా సురేఖ రెండు శాఖలకు మంత్రిగా ఉన్నారు.కొండగట్టు అంజన్న ఆలయానికి వచ్చి వాస్తవాలు తెలుసుకోవాలనిఅంజన్న భూమిలోకి అడుగు పెడితే భక్తుల ఆగ్రహానికి గురవుతారని భూములను పరిరక్షించుకునేందుకు ఆందోళన చేస్తామన్నారు.జై శ్రీరాం అని, దేవుళ్ల పేర్లు చెప్పుకుని రెండు సార్లు ఎంపీగా గెల్చిన బండి సంజయ్ కొండగట్టు అంజన్న భూముల గురించి ఎందుకు స్పందించడం లేదని పదవులు పొందే వరకు దేవుళ్ల పేర్లు, హిందువుల పేర్లు చెప్పుకుని ఇప్పుడు విస్మరిస్తున్నారని. కేంద్ర మంత్రి దయచేసి కొండగట్టుకు రండి హిందువు బిడ్డవైతే అంజన్న భూములు కాపాడాలని నెల రోజులైనా ఎందుకు స్పందించలేదో చెప్పాలని అంజన్న ఆలయానికి 500 ఎకరాలు అప్పగించేందుకు చొరవ తీసుకోవాలని బండి  కి అంజన్న భూములు విషయం కనపడడం లేదా అంటూ మీడియా ముఖ్యంగా ప్రశ్నించారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చిత్తశుద్ధి లేదు పట్టింపు లేదు... ఈ ప్రాంతం వాడు కాదు కాబట్టే ఆయనకు శ్రద్ద లేదు...జాయింట్ సర్వే పక్కన పెట్టి అంజన్న భూములు వదిలిపెట్టాలి.ఖబడ్దార్ అధికారులారా... అంటూ హెచ్చరించారు బీఆర్ఎస్ హయాంలోనే అంజన్న క్షేత్రంలో అభివృద్ధి మా హయాంలో రూ. వంద కోట్లు మంజూరైనా అభివృద్ధి పనులు చేయించలేకపోతున్నారెందుకు శిలాఫలకాలు నువ్వే వేసుకో... రీల్స్ చేసుకో... ఫ్లెక్సీలు కట్టుకో కానీ అబివృద్ధి మాత్రం చేయ్ 1800 కోట్ల నిధులు నా హయాంలో తీసుకొచ్చా... స్థానిక బిడ్డను కాబట్టే కొండగట్టు అభివృద్ధి చేశానన్నారు..




## ఆస్పత్రిలో అనారోగ్యతో బాధపడుతున్న మహిళకు పరామర్శ

**తిరుమలయపాలెం డిసెంబర్ 24 మన సాక్షి గొంతుక న్యూస్** మండల పరిధిలోని జూపేడ గ్రామంనికి చెందిన లంజపల్లి ఆదెమ్మ,భర్త నాగయ్య,అనే మహిళా  కొద్ది రోజుల నుండి ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి, బుధవారం ఆస్పత్రిలో ఆమెని కలిసి పరామర్శించారు. సందరరేగా కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు, ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం కొంత నగదును అందజేశారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఆపదలోనైనా తాను తోడుగా ఉంటానని. ఈ సందరరేగా ఆయన. తెలిపారు ఆయనతోపాటులంజపెల్లిశ్రీకాంత్,లంజపల్లిశ్రీనివాస,శ్రీకాంత్,ఫిరోజ్,నిల మ్మ,వెంకటరమణ,లావణ్య,చారి అభిషేక్, లంజాపల్లి పరమేష్,ఉన్నారు

## పోలీసులు సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకోరాదు డీజీపీ శివధర్ రెడ్డి...




**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 24** హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర పోలీసులకు డీజీపీ శివధర్ రెడ్డి, పోలీసు సిబ్బందిని అంతర్గత లేఖ ద్వారా హెచ్చరించారు. సివిల్ వివాదాల్లో కుటుంబ సంబంధాలు, ఆస్తి విభజన, భూమి వివాదాలు మొదలైనవి పోలీసులు జోక్యం చేసుకోరాదని, అటువంటి విషయాల్లో జోక్యం చేసుకుంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. గీత దాటితే వేటు తప్పదు అనే సూక్తి గుర్తుచేస్తూ పోలీసు స్టేషన్లను పంచాయితీ అడ్డాలుగా మార్చి సివిల్ తగాదాలు సెటిల్ చేస్తే ఎవరైనా హెూం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ బాధ్యుడవుతారని ఆయన హెచ్చరించారు.సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయి. ప్రతి పోలీసుకూ ఇది తెలుసు. అయినా వాటిపై దృష్టి సారించి, లిపోలీసు స్టేషన్‌లను సెటిల్మెంట్ సెంటర్లుగా మార్చడం తప్పు. ఇలాంటి ఫిర్యాదులు వస్తే, పార్టీలు పంచాయితీలకు మళ్లించాలి అని పేర్కొన్నారు.ప్రస్తుతం వివాదాలను పరిష్కరించిన స్టేషన్ల అధికారులపై తక్షణమే వేటు కఠిన చర్యలు తీసుకుంటామని. ఎస్పీలు, సీపీలు, హెూం గార్డులు ఎవరూ మినహాయింపు లేదు.అని తెలిపారు.పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదు. అక్రమాలు, నీతి లోపాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుంది. మన ప్రవర్తన యూనిఫామ్‌కు గౌరవాన్ని, ప్రభుత్వానికి ప్రతిష్టను, సమాజంలో శాంతిని కల్పించాలి అని ఆయన కోరారు.



## పిల్లిగుండ్ల సర్పంచ్, ఉప సర్పంచ్ లను సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి కుమారుడు శివారెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి / శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)**
పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్‌గా జంగంపేట స్వాతి కాంత్ రెడ్డి, ఉప సర్పంచ్‌గా రమేష్ విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికైన వీరు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామ అభివృద్ధి కొరకై బుధవారం సిఎం రేవంత్ రెడ్డి సోదరుడి కుమారుడు ఎనుముల శివరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎనుముల శివరెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు పెట్టుకున్న విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండకల్ ఆరో వార్డు సభ్యుడు గుత్తి నాగమణి ఆనంద్, రాఘవేందర్ ఉన్నారు.



## శంకర్‌పల్లి రేవతి హై స్కూల్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ నాటికతో అలరించారు. చిన్నారులు చేసిన కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వైవి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కరస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ లోక రక్షకుడు క్రీస్తు మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ విజయ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ వై పావని, ఇన్చార్జి అర్చన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై మంజుల హాజరై కరెస్పాండంట్ సంజిత్ కుమార్ తో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఎస్సై మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన బాటలో నడిచి, సర్వమానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. బాల యేసు జన్మించిన పశువుల పాక అలంకరణ వీక్షికులను ఆకట్టుకుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర?లత, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, ఇందిరా, అర్చన, శిరీష పాల్గొన్నారు.



## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకోనున్న భక్తులు!

**కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొమరవెల్లి** మండల కేంద్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానమునకు వచ్చే నాలుగు రోజులపాటు సెలవులు ఉండటంతో భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుటకు వేల సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయము భక్తులతో నిండనుంది.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి.



మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ జిల్లా : ప్రభుత్వ విద్యా సంస్థలలో అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులు చేసిన అల్లికలు, కళాకృతులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఏకాగ్రతతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పిట్టలగూడెంలో ఉచితంగా గొర్రెలు, మేకలకు నట్టల మందుల పంపిణీ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పిట్టలగూడెం గ్రామంలో బుధవారం రోజున పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల మందుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యంపై పెంపకందారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ ఉచిత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాకాలం, శీతాకాల సమయాల్లో గొర్రెలు, మేకలు అంతర్గత పరాన్నజీవుల (నట్టల) బారిన పడకుండా ఉండటానికి ఈ మందులు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంఅనంతరం డాక్టర్ స్వాతి మాట్లాడుతూ, నట్టల మందు వేయడం ద్వారా గొర్రెల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తద్వారా మరణాల సంఖ్య తగ్గి పెంపకందారులకు ఆర్థిక లాభం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబేద్కర్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, గొర్రెల పెంపకందారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## గ్రామ సమస్యలకు పరిష్కారం చూపుతున్న సర్పంచ్...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి**గోపాల్ నగర్ గ్రామంలో బేడ బుడగ జంగాల కాలనీలో నీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశురాములకు తెలియజేయడంతో, మీకు నీళ్ల సమస్య లేకుండా చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆ హామీలో భాగంగా కాలనీలో ఉన్న బోరును ప్రెస్సింగ్ చేపించి బోరు మోటర్ ను ఫిట్టింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కాలనీవాసులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశురాములకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశురాములు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నికలలో ప్రతి వాడ తిరిగినప్పుడు తన దృష్టికి వచ్చిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చూపుతామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న తమకు ఫోన్ చేసి చెప్పిన లేక సంప్రదించిన పరిష్కారం మార్గం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చింతల కరా?కర్, వార్డు మెంబర్లు వద్ది క్రాంతి, పస్తం లలిత, తూర్పాటి జానీ, పస్తం మల్లేష్, చింతల లక్ష్మి, నాయకులు పర్వతం నర్సింలు, బొమ్మ నర్సింలు, ఎద్దు రమేష్, గుర్రపు రమేష్ ,పస్తం రమేష్,పస్తం జలంధర్, సిరిగిరి ఎల్ల స్వామి, మాదర్ ,రామలింగం, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలి: చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**మంచి పాలన అందించి ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల టంగుటూరు గ్రామ సర్పంచి బద్దం హరిత కృషా?రెడ్డి ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టంగటూరు గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని నూతన సర్పంచికి ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## యూరియా కొరత లేదు ప్రతి రైతుకు సక్రమంగా యూరియాను అందిస్తాం



**తిరుమలాయపాలెం డిసెంబర్ 24//మన సాక్షి గొంతుక న్యూస్//**
మండల పరిధిలోని 40 గ్రామపంచాయతీలు శివారు గ్రామాల్లో కలిపి 76 గ్రామాల్లో రైతులకు ఎప్పటికప్పుడు రైతుల సమస్యలు తెలుసుకొని తిరుమలాయపాలెం మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి తన సిబ్బంది ఏఈవోలు ఎప్పటికప్పుడు పంట పొలాల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనప్పటికీ ప్రత్యక్షంగా రైతుల దగ్గరికి వెళ్లి వారి వ్యవసాయ క్షేత్రం మండలంలోని ప్రజలు అభినందిస్తున్నారు ఇటీవల యూరియా కొరత ఉండడంతో ఎలాంటి అక్రమాలు జరగకుండా ప్రభుత్వం అందిస్తున్న యూరియాను ప్రజలకు సరైన రీతిలో అందిస్తున్నారు మండలంలో రైతులకు పలు సూచనలు ఇచ్చి మండలంలోపంటలు దిగుబడి ఎక్కువ సాధించేందుకు నిరంతరం శ్రమిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులను మండలంలోని ప్రజలు అభినందిస్తున్నారు

# టంగుటూరు గ్రామంలో ఆడపిల్లలు పుడితే రూ. 5వేలు:




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ఎన్నికల సమయంలో గ్రామంలో ఆడపిల్లలు పుడితే ఆడపడుచు పథకం కింద రూ. 5వేలు అందజేస్తానని టంగుటూరు గ్రామ సర్పంచ్ బద్ధం హరిత క ృషా?రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో శివశంకర్ అశ్విని దంపతులు ఆడపిల్లకు జన్మనిచ్చారు. బుధవారం సర్పంచ్ దంపతులు ఆడపిల్ల తల్లిదండ్రులకు రూ. ఐదువేల చెక్కును అందజేశారు. డబ్బు శాశ్వతం కాదని ప్రజా సంక్షేమం ముఖ్యమని, ప్రజల కోసం తాము దేనికైనా సిద్ధమని సర్పంచ్ తెలిపారు. గ్రామస్తులు సర్పంచ్ ను అభినందించారు.

# బారసాల వేడుకలో పాల్గొన్న సర్పంచ్ భూక్యా భద్రు నాయక్



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం రావినూతల ఎస్సీ కాలనీకి చెందిన కాంపాటి జానీ, వైడూర్యం దంపతుల కుమార్తె బారసాల వేడుకకు గ్రామ సర్పంచ్ భూక్యా భద్రు నాయక్ హాజరై చిన్నారిని దీవించారు. కుటుంబ సభ్యులు నూతన సర్పంచ్ ను సాదరంగా ఆహ్వానించి వారి సంతోషాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ వార్డు సభ్యులు ఏసుపోగు హేమూన్ యువజన కాంగ్రెస్ నాయకులు ఇంద్ల నాని తాళ్లూరి రాంబాబు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# ఎడిపై స్కూల్‌లో క్రీడా పోటీల్లో ఇన్ఫ్యాంట్ విద్యార్థుల ప్రతిభ

శంషాబాద్. మన సాక్షి గొంతుకఎడిపై స్కూల్‌లో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ఇన్ఫ్యాంట్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను ఘనంగా ప్రదర్శించారు. బాలికల విభాగంలో త్రో బాల్, రన్నింగ్, షాట్‌పుట్, జావెలిన్, టగ్ ఆఫ్ వార్ వంటి క్రీడల్లో పాల్గొని పలువురు విద్యార్థులు ప్రథమ బహుమతులు సాధించారు.ఈ సందర్భంగా ఇన్ఫ్యాంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ ఎల్. ఫ్రాన్సిస్ మాట్లాడుతూ, క్రీడల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని, క్రమశిక్షణతో శ్రమిస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ కార్ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి తోడ్పడటమే కాకుండా వారి నైపుణ్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

అంబరాన్ని అంటిన ఇన్ఫ్యాంట్ స్కూల్ క్రిస్మస్ వేడుకలు

విద్యార్థుల అభినయాలు, న ృత్యాలతో సందడి

ఇన్ఫ్యాంట్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా విద్యార్థులు యేసు క్రీస్తు జననం అంశంగా హ ృద్యమైన నాటికలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. న ృత్యాలు, గీతాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాదర్ డేనియల్ మాట్లాడుతూ, క్రిస్మస్ అనేది ప్రపంచానికి యేసుక్రీస్తు రాకడను గుర్తు చేసే పవిత్ర పండుగ అని, శాంతి, ప్రేమ, సమాధానాల సందేశాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని కోరారు.

వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ మానవత్వం, సహనం, పరస్పర ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. వేడుకలు ఉత్సాహంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ముగిశాయి

# ప్రజల అవసరాలే మా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం డిప్యూటీ సీఎం



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర నియోజకవర్గం బోనకల్ మండలం పర్యటనలో భాగంగా ముష్టికుంట్ల గ్రామంలోముష్టికుంట్ల నుంచి చిరునోముల వరకు ?3 కోట్ల 45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివ ృద్ధే లక్ష్యంగా,రహదారి సదుపాయాలు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ రోడ్డు ద్వారా గ్రామాల మధ్య రాకపోకలు సులభమవుతూ, వ్యవసాయం,వ్యాపారం, విద్య,వైద్యం వంటి రంగాలకు మరింత ఊతం లభించనుంది.ప్రజల అవసరాలే మా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం.గ్రామాల అభివ ృద్ధే రాష్ట్ర అభివ ృద్ధి అని డిప్యూటీ సీఎం అన్నారు.



# గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

తిరుమలాయపాలెం డిసెంబర్ 24//మన సాక్షి గొంతుక న్యూస్//

పాతర్లపాడు నూతన గ్రామ సర్పంచి శ్రీమతి జడల సుష్మ రమేష్ గౌడ్ గార్లు గొర్రెలకు మేకలకు నట్టలనివారణ మందును కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది...సరియైన సమయంలో గొర్రెలకు మేకలకు నట్టలనివారణ మందును త్రాగించడం వలన బాహ్య పరాన్న జీవులు మరియు అంతర్గత పరాన్న జీవుల నుండి రక్షించబడతాయి అని శ్రీమతి సుష్మ రమేష్ సర్పంచి మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ తెలియజేశారు...జల్లేపల్లి పశుసంవర్ధశాఖ జూనియర్ పశువద్యాధికారి సట్ల అశోక్ గారు నట్టల నివారణ మందు త్రాగించనిచో గొర్రెలు మేకలు బరువు తగ్గటం పాల ఉత్పత్తి తగ్గటం పెరుగుదల లేకపోవడం వంటివి జరుగుతుంది దీనివల్ల గొర్రెల కాపర్లు తమ ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది అని తెలియజేశారుఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు శ్రీ సోమనబోయిన అంజయ్య ఊదరి అశోక్ జక్కుల యాకయ్య సందీప్ నవీన్ రొట్టెల నాగేందర్ శ్రీను, మహేష్ సోమనబోయిన మహేష్, నారాయణ ఊదర్ లింగయ్య పరమేష్ వరద లచ్చయ్య మరియు యాదవ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# పోచన్నపేటలో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

## పాల్గొన్న బచ్చన్నపేట ఎస్సై హమీద్



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా బచ్చన్నపేట ఎస్సై ఎస్ కే హమీద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వితంతు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. క్రీస్తు సంఘం నాయకులు ఎస్సై హమీద్ ను శాలువాలతో సన్మానించారు. కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ప్రభువు అందరికీ దేవుడని, వారి క ృప అందరీ ప్రజలపై ఉండి శాంతి, ప్రేమ అనురాగాలు కలిగి ఉండాలని ప్రభువుని ప్రార్థన ద్వారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దైవజనులు ఏసుదాస్ , బ్రదర్ ప్రసన్న కుమార్,దత్రపు నరేష్ కుమార్, గొర్రె దేవదాస్, దత్రపు దానియల్,నల్లలింగయ్య,యాదగిరి, ఇంజ రిత్విక్, ఇంజ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ,ఉప సర్పంచ్లను సన్మానించిన మట్టి బాలరాజు

మన సాక్షి గొంతుక న్యూస్జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,తమ్మడపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న బెజడి సిద్ధులు కు మద్దతు ఇచ్చి ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి వచ్చే విధంగా క ృషి చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజు అన్నారు. సర్పంచ్ బెజడి సిద్ధులు కు ,ఉప సర్పంచ్ గోలకొండ నాగరాజులకు శాలువ కప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయమే అని అన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్దతు ఇచ్చి ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గోలకొండ నాగరాజుకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని అభ్యర్థులను గెలిపించుకుందామని ఎంతో ప్రయత్నం చేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి నామినేషన్ వేసి ఉపసంహరణ చేసుకుని, బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తికి మద్దతు ఇచ్చారని ఆరోపించారు. ఆ సమయంలో కార్యకర్తలకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని, అందుకే ఇండిపెండెంట్ అభ్యర్థిని గెలిపించుకోవడం లో కాంగ్రెస్ పార్టీ కూడా కీలకపాత్ర పోషించిందని అన్నారు. మట్టి బాలరాజును సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు శాలువలతో సన్మానించారు. అనంతరం ధన్యవాదాలు తెలియజేశారు.



# తమ్మడపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సానిక రాజు...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో మార్పు మొదలైంది. గత ఎన్నికలలో మండలంలో 15 సర్పంచ్ స్థానాలు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవడంతో, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కొమ్మూరీ ప్రశాంత్ రెడ్డి గ్రామ గ్రామాన తిరుగుతూ కార్యకర్తలను కలుస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. ఈ సందర్భంగా తమ్మడపల్లి గ్రామంలో కార్యకర్తలు అందరు కలిసి జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి , బచ్చన్నపేట మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, బాలకిషన్ గౌడ్, గుర్రపు బాలరాజు ల ఆదేశాల మేరకు తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సానిక రాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి ముందుండి క ృషి చేస్తానని, గత ఎంపీ ఎన్నికలలో ఏ విధంగా మెజార్టీ వచ్చిందో అదేవిధంగా రాబోయే ఎన్నికలలో మెజార్టీ వచ్చే విధంగా కార్యకర్తలను కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లి, పార్టీ గెలుపు కోసం క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు నేరుగా అందడం జరిగిందని ప్రజలు గుర్తించి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడిగా పయ్యావుల రాజు ,బొడిగం లింగారెడ్డి, గౌరవ అధ్యక్షుడుగా కంసాని బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోలకొండ రాజయ్య, కంసాని మధుసూదన్ రెడ్డి, కోశాధికారిగా కొడుదుల విజయ్, కార్యదర్శిగా దొమ్మాట సిద్ధులు, బాదం ఆంజనేయులు, దొమ్మట నరసయ్య, మహిళా అధ్యక్షురాలుగా పిల్లి సువర?, యూత్ అధ్యక్షుడిగా మేకల నరేష్, యూత్ ఉపాధ్యక్షులుగా బాదం మల్లేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా నూక అమర్, బాదం రాజశేఖర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## గ్రామ కమిటీని కార్యకర్తలతో ఎన్నుకోవాలి.

### ఆ కమిటీని రద్దు చేయాల్సిందే....



**తమ్మడపల్లి కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ గోలకొండ నాగరాజు**

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** గ్రామంలో ఉన్న కార్యకర్తలకు, పార్టీ సీనియర్ నాయకులకు ,మండల నాయకులకు, గ్రామ ఉపసర్పంచ్ నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామ అధ్యక్షుడిగా వారికి వారి ప్రకటించుకోవడం ఖండిస్తున్నానని తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ గోలకొండ నాగరాజు అన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ తమ్మడపల్లి గ్రామంలో గ్రూపు రాజకీయాల వల్ల సర్పంచ్ అభ్యర్థిని నిలబెట్టలేకపోయారని,నేను ప్రజల్లోకి కార్యకర్తలను తీసుకొని వెళ్లి వార్డ్ మెంబర్ గా గెలిచి ఉప సర్పంచ్ పదవిని పొందడం జరిగిందని అలాంటి నాకే సమాచారం ఇవ్వకుండా ప్రకటించిన గ్రామ కమిటీని రద్దు చేయాలని జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వాంతి, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి,రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ లను కోరారు. కొంతమంది బిఆర్ఎస్ కోవర్టులు వారి ఇష్టానుసారంగా వేసిన ఈ కమిటీని రద్దు చేయాల్సిందనని అన్నారు. ఈ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని సస్పెండ్ చేసి పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పార్టీ నాయకత్వం ఆలోచించి ఈ కమిటీని రద్దు చేయాలని కోరారు.




## నీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** గోపాల్ నగర్ గ్రామంలో బేడ బుడగ జంగాల కాలనీలో నీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశురాములకు తెలియజేయడంతో, మీకు నీళ్ల సమస్య లేకుండా చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆ హామీలో భాగంగా కాలనీలో ఉన్న బోరును ప్రెస్సింగ్ చేపించి బోరు మోటర్ ను ఫిట్టింగ్ చేయడం జరిగింది. ఈ సందరరేగా ఆ కాలనీవాసులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశురాములకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందరరేగా సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశురాములు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నికలలో ప్రతి వాడ తిరిగినప్పుడు తన ద ృష్టికి వచ్చిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చూపుతామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న తమకు ఫోన్ చేసి చెప్పిన లేక సంప్రదించిన పరిష్కారం మార్గం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ సందరరేగా ఉపసర్పంచ్ చింతల కరా?కర్, వార్డు మెంబర్లు వద్ది క్రాంతి, పస్తం లలిత, తూర్పాటి జానీ, పస్తం మల్లేష్, చింతల లక్ష్మి, నాయకులు పర్వతం నర్సింలు, బొమ్మ నర్సింలు, ఎద్దు రమేష్, గుర్రపు రమేష్ ,పస్తం రమేష్,పస్తం జలంధర్, సిరిగిరి ఎల్ల స్వామి, మాదర్ ,రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ప్రశాంత్ రెడ్డి







**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలంలో పలు గ్రామాలలో జరిగిన పలు కార్యక్రమాలలో రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. బచ్చన్నపేటలో మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సలేంద్రి కనకయ్య కు సీఎంఆర్ చెక్కును అందించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి సోదరుడి ఇంట్లో జరిగిన శుభకార్యానికి హాజరయ్యారు. తర్వాత కొన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త యాట కమలాకర్ మరణించగా వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మహమ్మద్ మసూద్, నల్లగొని బాలకిషన్ ,బండ నాగారం సర్పంచ్ ఇజ్జగిరి రాములు, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి , సిద్దులగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, గుర్రపు బాలరాజ్, దిడిగ రమేష్,దతరపు నరేష్, శ్రీను ,బాల్నే రాజేష్ , వెంకట్ రెడ్డి ,కమలాకర్, టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మ చారి, కొన్నే గ్రామ శాఖ అధ్యక్షులు గుత్తి సిద్దు రాములు, జనగామ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గని గౌడ్, మాజీ మండల అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి, పిట్టల ఇస్తారీ, వార్డ్ మెంబర్ నరేష్, బుచ్చన్నపేట సోషల్ మీడియా కన్వీనర్ కొంక కనకరాజు, తాటికొండ నరసింహులు, కర్రె నరేష్, యాట మహేష్, పసుల రాములు, కందుకూరి కనకరాజు, వంచ నరసింహారెడ్డి, సంతోష్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, ధనుంజయ, ఎల్లికట్టు చంద్రం గౌడ్,తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే చోరవ తోనే తాత్కాలిక షెడ్లు చిరు వ్యాపారస్తులు

**గోదావరిఖని పట్టణం. మన.సాక్షి గొంతుక గోదావరిఖని** ఎమ్మెల్లే.కార్పొరేషన్ ఏరియా క ృతజ్ఞతలు తెలిపిన చిరు వ్యాపారస్తులు గోదావరిఖని చౌరస్తాలోని సింగరేణి కాంప్లెక్స్ ను సింగరేణి యజమాన్యం తొలగించిన సమయంలో కిరాయిదారులకు ఉన్న మేమంతా రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ ఆర్ జి -1 జిఎం గారిని కలిసి మా ఉపాధికి ఇబ్బంది కలుగుతుంది అనే అభ్యర్థన మేరకు తాత్కాలికంగా ఎదురుగా ఉన్న సింగరేణి స్థలంలో షెడ్లు వేసుకోవడానికి అనుమతి ఇచ్చారని ఇందుకోసం ఎమ్మెల్యే ఎంతో చొరవ చూపారు అలాగే చౌరస్తాలో మరోవైపు ఉన్న దుకాణాలను సైతం తొలగించి నేపథ్యంలో కూడా వ్యాపారులమైన మా అభ్యర్థన మేరకు మాకు తాత్కాలికంగా షెడ్లు వేసుకోవడానికి ఎమ్మెల్యే చొరవ చూపారు గోదావరిఖనిలో జరుగుతున్న చాలా రోడ్ల విస్తరణలో అలాగే చాలా చిరు వ్యాపారులకు తాత్కాలికంగా షెడ్లు వేసుకోవడానికి అనుమతి ఇచ్చారు నూతన షాపుల నిర్మాణం పూర్తి అయిన తర్వాత అందులో అదే గదులను కేటాయిస్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇవ్వడం జరిగింది ఎందుకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ చిరు వ్యాపారస్తుల తరఫునుండి క ృతజ్ఞతలు తెలుపుతున్నాం



## కోటి రూపాలతో గోలివాడ సమ్మక్క గద్దల పునర్నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**రామగుండం పట్టణం. మన సాక్షి గొంతుక** . అంతర్గం మండలం గోలివాడ సమ్మక్క గద్దల పుణ్య నిర్మాణ పనులను రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారుసమ్మక్కసారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు , పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల విశ్వాసాలకు, సంప్రదాయాలకు అనుగుణంగా నాణ్యమైన నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు . అక్కడి సౌకర్యాలు, నిర్వహణ అంశాలను పరిశీలించి అవసరమైన అభివ ృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన సీఎస్ఐ చర్చిలు



**తిరుమలాయపాలెం డిసెంబర్ 24 //మన సాక్షి గొంతుక న్యూస్//**తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు,మాదిరిపురం, సుబ్లేడు, మేడిదపల్లి, తెట్లపాడు, బీరోలు ఏలువారిగూడెం బచ్చోడు రాజారం చంద్రుతండా కాకరవాయి గ్రామాల పరిధిలోని సీఎస్ఐ, ఆర్‌సీఎం, పెంతుకోస్తు, ఆర్‌సీఎం పిండిప్రోలు, పెంతుకోస్తు చర్చిలు క్రిస్మస్ వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. పిండిప్రోలు సీఎస్ఐ పాస్టర్ వేముల ప్రకాశం, ఎలక్ట్రిషన్ కందుల నరేష్ ఆధ్వర్యంలో చర్చిలో విద్యుత్ దీపాల అలంకరణ ఘనంగా చేపట్టారు. క్రిస్మస్ వేడుకలను ఆధ్యాత్మికంగా, ఉత్సాహభరితంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శ్రమించారు. చర్చి ప్రాంగణం విద్యుత్ దీపాల కాంతులతో శోభాయమానంగా మారింది. వేడుకలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పప్పుల దానియేలు, పప్పుల మాణిక్యరావు, గోపూజ చిరంజీవి, పప్పుల నరసింహారావు, పప్పుల నరసింహారావు, ఎండమాల భద్రమ్మ, ఎండమాల భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరూ క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు